RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 25 శనివారం సంపుటి : 27 సంచిక : 259



2లో

## సిసి రోడ్డు కు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేపీ

# చెన్నకేశవుని సాక్షిగా తేల్చుకుందాం రా...

- బ్యాంక్ లను మోసం చేసిన ఘనత మీది
- కుందురుకు సవాల్ విసిరిన న కందుల
- దళితుల భూమి మీకు అనువంశికం ఎలా అయ్యిందో చెప్పండన్న కుందురు

అగ్ని న్యూస్,మార్కాపురం:

భూ ఆక్రమణలు, బ్యాంకు మోసాలు వంటి తీవ్ర ఆరోపణలతో టిడిపి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీల నేతలు ఒకరి మీద ఒకరు దుమ్మెత్తి పోసుకున్నారు. చెన్నకేశవ స్వామి సాక్షిగా బహిరంగ చర్చకు వస్తే, బ్యాంకు మోసాలను, వైశ్యుల భూముల ఆక్రమణలను బయట పెడతామంటూ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి సోదరుడు కందుల రామిరెడ్డి, వైసీపీ నాయకులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. దీనికి అదే స్థాయిలో స్పందించారు వైసీపీ యువనేత కుందురు కృష్ణమోహన్ రెడ్డి. దళితుల భూములకు మీరు ఎలా అనువంశికమంటూ ఎదురుదాడికి దిగారు. చెన్నకేశవ స్వామి సాక్షిగా తేల్చుకుందాం ..ఎప్పుడు వస్తావో చెప్పు అంటూ మీడియా సమావేశంలో కందుల రామిరెడ్డికి ప్రతి సవాల్ విసిరారు. మార్కాపురం పట్టణం శుక్రవారం సవాళ్లు, ప్రతి సవాళ్లతోటి అట్టుడికి పోయింది. ఒకవైపు టిడిపి క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి, మరోవైపు వైసీపీ యువనేత కుందురు కృష్ణమోహన్ రెడ్డి ఒకరిపై ఒకరు ఆరోపణాస్త్రాలను సంధించుకున్నారు.



## మాటకు VS! మాట



2లో

## వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ



2లో

## తెప్పోత్సవం

### పోటెత్తిన భక్తులు



2లో

## సిసి రోడ్డు కు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేపీ

అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని 3వ వార్డ్ మఠం కాలని నందు దాదాపు దశాబ్ద కాలంగా గా రోడ్డు లేక కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో శాసనసభ్యులు నాగార్జున రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళి కృష్ణ లు శుక్రవారం సీసీ రోడ్ కు శంఖుస్థాపన చేశారు .కార్యక్రమములో వైస్ చైర్మన్ ఇస్మాయిల్, కౌన్సిలర్,ఇంఛార్జిలు వార్డ్ అధ్యక్షులు,ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## చెన్నకేశవుని సాక్షిగా తేల్చుకుందాం రా...

ఈ ఆరోపణలలో నిజాలు తెలుసుకునేందుకు ఆ చెన్నకేశవ స్వామి సాక్షిగా పబ్లిక్ చర్చకు సిద్ధమంటూ ఒకరికి ఒకరు ప్రపోజల్ పంపుకున్నారు. మరి భూముల దొంగలు ఎవరు? భూములు దోచుకుంది ఎవరు? ఏ పార్టీకి ఎంత పాపం దీంట్లో ఉంది.., తెలియాలంటే బహిరంగ చర్చ జరగాల్సిందే మరి. ఈ చర్చ ఎప్పుడు జరుగుతుందో అంటూ జనాలు ఎదురుచూస్తున్నారు. మరి నాయకులు సవాళ్లను ప్రతి సవాళ్లను నిఖార్సుగా ,నిజాయితీగా తీసుకొని చర్చ పెడతారా లేదా అనేది కాలం చెప్పాల్సిందే.

## వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ

అగ్ని న్యూస్ ,తర్లుపాడు: మండలంలోని సీతానాగుల వరం గ్రామం లో రూ.21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రం ను ఎమ్మెల్యే కుందురునాగార్జున రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి కి, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి కి, సర్పంచ్ తాటికొండ ఆంజనేయులు పూలమాలతో శాలువాతో సత్కరించి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అభివృద్దే జగనన్న లక్ష్యం అని,రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది అని అన్నారు.రాష్ట్రములో ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ రైతుల పక్షపాతి అని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్య మంత్రి జగనన్న రైతులకు నాణ్యమైన విత్తనాలు మందుల సరఫరా కోసం ప్రతి గ్రామ సచివాలయంలో రైతు భరోసా కేంద్రాన్ని నిర్మిస్తున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన రైతు పక్షపాతి ప్రభుత్వమని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ రమాదేవి, ఏవో వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ నరసింహులు వైసిపీ మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లువైసిపీ నాయకులు సూరెడ్డి సుబ్బారెడ్డి, తాటికొండ దాసయ్య ,సీతానాగులవరం ఎంపీటీసి రేగుల సాలమ్మ,మీర్జపేట ఎంపీటీసీ దేవి రెడ్డి పార్వతి రమేష్ రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షులు కుందురు సత్యనారాయణ రెడ్డి,కేతగుడిపి సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్, మీర్జపేట సర్పంచ్ దర్భాసుల మీరయ్య, సురేపల్లి సర్పంచ్ నవ్య, సచివాలయాల కన్వీనర్ కలువ రామాంజనేయ రెడ్డి,దేవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

## తెప్పోత్సవం పోటెత్తిన భక్తులు



అగ్ని న్యూస్, మార్కాపురం: శ్రీ లక్ష్మీ చెన్నకేశవ వారి పుష్కరిలో శుక్రవారం రాత్రి తెప్పోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి తెప్పోత్సవాన్ని వీక్షించేందుకు భక్తులు పోటెత్తారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ ,ఆలయ కమిటీ చైర్మన్ పెనుగొండ కేశవరావు, తెప్పోత్సవ శాశ్వత ధర్మకర్త డాక్టర్ చెప్పల్లి కనకదుర్గలు తెప్పోత్సవం ను ప్రారంభించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి గొలమారి శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు, స్వామివారి ఉత్సవ మూర్తులను నయనానందకరంగా అలంకరించగా, స్వామివారి తెప్పను విద్యుత్ దీపాలతో అలంకరించారు. తెప్పోత్సవం సందర్భంగా పుష్కరిణి విద్యుత్ దీపాల వెలుగుల్లో అలరారింది. మార్కాపురం పట్టణ పోలీసులు పుష్కరిణి వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు.

## సుప్రీంకోర్టు తొలి మహిళకు ఘనంగా నివాళులర్పించిన బిజెపి



అగ్ని న్యూస్, గిద్దలూరు : గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అప్పిసెట్టి ఉదయ్ శంకర్ ( శేఖర్), జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జీవీ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి రామాంజనేయులు ఆధ్వర్యంలో తొలి మహిళా న్యాయమూర్తి కి నివాళులర్పించారు. భారతదేశ ఉన్నత న్యాయస్థానంలో తొలి మహిళ సుప్రీంకోర్టు జడ్జి గాను, జాతీయ మానవ హక్కుల కమిషనర్ నెంబర్ గా,తమిళనాడు రాష్ట్ర గవర్నర్ గాను విధులు నిర్వహించిన షేక్ ఫాతిమాబీవి అనారోగ్య కారణముల వలన నవంబర్ 22 2023న స్వర్గస్తురాలైనారు. ఆమె చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించినారు.కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చ కార్య వర్గ సభ్యులు పిడత ల రమేష్ రెడ్డి, టౌన్ బిజెపి కార్యదర్శి కొప్పరపు నాగేశ్వరరావు, నియోజకవర్గ వాల్ రైటర్ ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ గౌడ్ , గిద్దలూరు నియోజక వర్గ ఓ బి సి ఇంచార్జీ బాదుళ్ళ, సీనియర్ బిజెపి నాయకులుమారుతి ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనాలు త్వరగా నిర్మించాలి - కలెక్టర్



అగ్ని న్యూస్, ఒంగోలు: ప్రభుత్వ భవన నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం ప్రకాశం భవనంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఈ నిర్మాణాల పురోగతిపై మండలాల వారీగా పంచాయతీరాజ్ ఈ.ఈ.లు, డి.ఈ.లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్య భవనాలైన సచివాలయాలు, ఆర్.బి.కె.లు, హెల్త్ క్లినిక్లను నిర్దేశించిన గడువులోగా కచ్చితంగా పూర్తి చేయాలన్నారు. ఈ నిర్మాణాలలో వారాంతపు లక్ష్యాలను కచ్చితంగా సాధించాలన్నారు. నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించాలన్నారు. ఈ విషయంపై డి.ఈ.లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ, సమస్యలను పరిష్కరించి పనులు వేగంగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఏజెన్సీ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ చెప్పారు. పూర్తి అయిన భవనాలను సంబంధిత శాఖలకు వెంటనే అప్పగించాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్.ఈ. కొండయ్య, ఈ.ఈ.లు, డి.ఈ.లు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## రాచర్ల రైల్వే గేట్ మూసివేత: సీఐ దేవ ప్రభాకర్




అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని రాచర్ల రైల్వే గేటు 24వ తేదీ శుక్రవారం రాత్రి 10 గంటల నుంచి 27వ తేది సాయంత్రం 6 గంటల వరకు మూసి వేయడం జరుగుతుందని గిద్దలూరు సర్కిల్ సీఐ దేవ ప్రభాకర్ వెల్లడించారు. రైల్వే ట్రాక్ డబ్లింగ్ లైన్ పనులు జరుగుతున్న నేపథ్యంలో రాచర్ల రైల్వే గేటు మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు పోలీసులకు వెల్లడించారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని వాహనదారులు వ్యవహరించాలని అన్నారు. ద్విచక్ర వాహనాలు చిన్న వాహనాలు, పాములపల్లి రైల్వే గేట్ నుండి రాచర్ల రైల్వే గేట్ వెళ్లేందుకు వెసులుబాటు ఉన్నట్లు తెలిపారు. అలానే పెద్ద వాహనాలు రాచర్లకు గిద్దలూరు రాకపోకలు సాగించేవాళ్లు సత్యవోలు ప్రాంతం నుంచి ప్రయాణించాలని సీఐ దేవ ప్రభాకర్ వెల్లడించారు. ఈ విషయాన్ని వాహనదారులు గుర్తించి అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## చింతకుంట గ్రామంలో జగనే ఎందుకు కార్యక్రమం



అగ్ని న్యూస్, కొనకనమిట్ల: ఏపి కి జగన్ ఎందుకుకావాలంటే, జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమము మండలం లోని చింతకుంట గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా యంపిపి మురళి కృష్ణ, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు పాల్గొన్నారు. ప్రజలకు మరింత మంచి చేయడానికి మరోసారి వైఎస్ఆర్సీపీ అధికారం లోకి రావాలన్నారు. అందుకే వై ఏపీ నీడ్ జగన్ అనే కార్యక్రమము ద్వారా మరింత చేరువ కానున్నది మన ప్రభుత్వము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మోర శంకర్ రెడ్డి సచివాలయ కన్వీనర్ సూరవరపు వెంకటరెడ్డి సర్పంచ్ ఉండేల ప్రసాద్ రెడ్డి నోడల్ అధికారి రావూరి జనార్ధన్ పంచాయతీ సెక్రటరీ మహేష్ ముఖ్య నాయకులు వెంకటేశ్వర రెడ్డి క్రిష్ణ రెడ్డి ఫకీర్ రెడ్డి ఏలూరి సంజీవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు.

## బస్సులో దొరికిన పర్సుని బాధితులకు అందించిన కండక్టర్



అగ్ని న్యూస్, కంభం: కంభం నుండి పాపినేనిపల్లి వెళ్ళే బస్సులో పాపినేని పల్లి గ్రామానికి చెందిన నాగలక్ష్మి ప్రయాణం చేస్తూ బస్సుల పర్సు మర్చిపోయి దిగిపోయింది. దానిని గమనించిన కండక్టర్ శంకర్ నాయుడు భద్రపరిచి ఈ విషయాన్ని ఆర్టీసీ డిఎం దృష్టికి తీసుకెళ్లారు. వారి వివరాలు సేకరించి ఇవ్వవలసిందిగా డిఎం తెలిపారు. నాగలక్ష్మి వివరాలు సేకరించి పాపినేనిపల్లి గ్రామ పెద్దల సమక్షంలో పర్సులో ఉన్న సుమారు 22 వేల నగదు తిరిగి ఇచ్చారు. ఇప్పటి కాలంలో కూడా కండక్టర్ శంకర్ నాయుడు లాంటి వారు ఉండటం గొప్ప అని పాపినేనిపల్లి గ్రామస్తులు శంకర్ నాయుడు ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ శాయన్న ,కండక్టర్ నాయుడు బాధితురాలు నాగలక్ష్మమ్మ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# తితిదే.. దాసుల సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ఘనంగా మంగళ కైశిక ద్వాదశి పండుగ





అగ్ని న్యూస్,త్రిపురాంతకం: మంగళ కైశిక ద్వాదశి పండుగ హౌకైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొనిహౌత్రిపురాంతకం మండలం ఎండూరివారిపాలెం వైష్ణవ కాలనీలో కోదండ రామాలయంలో శుక్రవారం కైశిక ద్వాదశి వేడుకగా జరిగింది.హిందూ ధర్మపరిరక్షణ ట్రస్ట్ దేవాదాయ శాఖ జిల్లా సభ్యులు ,అఖిల భారత దాసుల సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి యామర్తి ధనుంజయరావు ఆద్వర్యంలో ఘనంగా కైశిక ద్వాదశి పూజలు హెూమాలు నిర్వహించారు. . వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచేహౌఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు తిరుమల మాడవీధులలో ఊరేగిస్తారు. అనంతరం ఉదయం 6 నుండిఉదయం 7.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లను బంగారు వాకిలి చెంత వేంచేపు చేసి అర్చకులు పురాణ పఠనంతో కైశిక ద్వాదశి ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ పండుగ ను టిటిడి ఉభయ తెలుగు రాష్ట్రాలలో కేవలం దాసరుల కాలనీలలో 108 దేవాలయాలలో టిటిడి సొంత నిధులతో నిర్వహిస్తుంది.

ప్రాశస్త్యం..పురాణాల ప్రకారంహౌశ్రీహౌవైష్ణవ క్షేత్రాల్లో నిర్వహించే ముఖ్యమైన పర్వదినాల్లో కైశికద్వాదశి ఒకటి.హౌశ్రీహౌవరాహపెరుమాళ్ కైశికపురాణంలోని 82 శ్లోకాలతోహౌశ్రీహౌభూదేవికి కథగా చెప్పిన రోజును కైశిక ఏకాదశిగా పిలుస్తారు. ఈ కథ ఆధారంగా కైశిక ద్వాదశి ప్రత్యేకతను సంతరించుకుంది.నంబదువాన్ కథ...కైశికద్వాదశి పురాణ నేపథ్యం విశేష ఘట్టాలతో కూడుకున్నది.హౌశ్రీనంబదువాన్ (సత్యమూర్తి) అనే భక్తుడు స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించడానికి వెళుతుండగా మార్గమధ్యంలో ఒక బ్రహ్మరాక్షసుడు తారసపడి తినేస్తానన్నాడు. తానుహౌశ్రీవారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నానని తప్పక తిరిగివచ్చి ఆ బ్రహ్మరాక్షసుని క్షుద్బాధను తీరుస్తానని నంబదువాన్ ప్రమాణం చేశాడు. అన్న ప్రకారం స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించి బ్రహ్మరాక్షసుని చెంతకు వచ్చాడు. భక్త నంబదువాన్ భక్తికి, సత్యనిరతికి ముగ్ధుడై స్వామివారు మోక్షం ప్రసాదించారు. ఈ విధంగా ఉత్తానద్వాదశికి కైశికద్వాదశి అనే నామకరణం కలిగింది.ఈ సందర్భంగా హరిదాసులంతా ఆలయం వద్ద కూడి కైశిక ద్వాదశి వ్రతం హెూమాలను నిర్వహించారు.

# జగన్ తోనే సంక్షేమ పథకాలు



అగ్ని న్యూస్, మార్కాపురం:
పట్టణంలోని 2,3వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళి కృష్ణ పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరింత మంచి చేయడానికి మరోసారి వైఎస్ఆర్సీపీ అధికారం లోకి రావాలని ఆకాంక్షించారు. అందుకే వై ఏపీ నీడ్ జగన్ అనే వినూత్న కార్యక్రమము ద్వారా మరింత చేరువ కానున్నది మన ప్రభుత్వము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు ఇస్మాయిల్,జెసియస్ కన్వీనర్ పత్తి రవి చంద్ర ,3 వార్డ్ కౌన్సిలర్ బాల చెన్నమ్మ , 2వార్డ్ ఇంఛార్జి నాయుడు ,3వార్డ్ ఇంఛార్జి వంశీ , వార్డ్ లలోని ముఖ్య నాయకులు.అధ్యక్షులు శాంసన్,చేనయ్య,శేషయ్య,రవి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు.







ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)